06ATP27_06ATP27.qxd 25-12-2025 PM 10:24 Page 1



# ఆటల్ ఆశయాలతోనే మోదీ సుపరిపాల

**ధర్మవరంటౌన్, డిసెంబరు 25 ప్రభాతవార్త**




ధర్మవరంలో వాజ్ పేయి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి ఆశయాలతోనే ప్రస్తుతం దేశంలో సుపరిపాలన సాగుతోందని నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు తెలిపారు. వాజ్ పేయి జయంతి సందర్భంగా కాలేజ్ సర్కిల్లో ఏర్పాటుచేసిన వాజ్ పేయి విగ్రహానికి ఆయనతోపాటు బీజేపీ నాయకులు గురువారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ... ధర్మవరంలో ఈనెల 11న ఆటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఆటల్ మోదీ సుపరి పాలన యాత్ర అమరావతిలో సీఎం చంద్రబాబునాయుడు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాదవన్ చేతులమీదుగా చివరి విగ్రహావిష్కరణతో రాష్ట్ర స్థాయిలో అధికారికంగా ముగిసిందన్నారు. వాజ్ పేయి 60 సంవత్సరాల రాజకీయ జీవితంలో పదిసార్లు లోక్ సభ సభ్యుడిగా, రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా దేశ సమగ్రత కోసం, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటంచేసిన మహానేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబుళేశు, నాయకులు గుండాపుల్లయ్య, గొట్లూరు చంద్ర, పోతుకుంటరాజు, పామిశెట్టి శివశంకర్, చిన్నలింగమయ్య, ఓంప్రకాష్, కొండమీద రాయుడు, పాల్గొన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ: ధర్మవరం నియోజకవర్గ పరిదిలోని 56 మంది లబ్ధిదారులకు రూ.30,49, 551 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వైద్యసంబంధిత అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటున్న పేద, మద్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

# ఘనంగా క్రిస్మస్ సంబరాలు

**రామగిరి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

పరిటాల సునీతమ్మ గారు పరిటాల శ్రీరామ్ గార్ల ఆదేశాల మేరకు.. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నియోజకవర్గ క్రైస్తవ సోదరులతో కలిసి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగిరి మండలం పేరూరు పంచాయితీ, రామగిరి మండల క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పంచాయతీ పరిధిలో బిలీవర్స్ చర్చ్, హోసన చర్చ్లో క్రిస్మస్ పండుగను ఆనందంగా, ఐక్యతతో జరుపుకునే సందర్భంలో కేక్ కటింగ్ అందమైన సంప్రదాయం. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు అందరూ కలిసి కేక్ కోసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కన్వీనర్ సుధాకర్, రామగిరి మండలం ఐ టీడీపీ అధ్యక్షులు బోయ గణేష్, పేరూరు అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ చైర్మన్ లక్ష్మినారాయణ రెడ్డి, మండల యువ నాయకుడు లింగా శ్రీధర్ నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు బిళ్లే ముత్యాలప్ప, మండలం కో క్లస్టర్ చిత్తరంజన్, యూనిట్ ఇంచార్జ్ శ్రీనివాసులు, బూత్ కన్వీనర్ చాంద్ బాషా, మైనారిటీ అధ్యక్షులు దాదా పీరా, స్థానిక ముఖ్య నాయకులు వెంకట్రామిరెడ్డి, వడ్డే అంజి, వడ్డే శ్రీనివాసులు, బెస్తమలకప్ప రమణ, సురేష్, ఇనాయతుల్లా, అదిశేషు తదితరులు పాపల్గొన్నారు.

# 60 కుటుంబాలు వైఎస్ఆర్, కాంగ్రెస్ పార్టీలను వీడి టీడీపీలో చేరిక



**కండువానుకప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు**

**అగళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

మండల పరిధిలోని అల్లికెర గ్రామంలో 60 కుటుంబాలు వైఎస్ఆర్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలను వీడి టిడిపిలో చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువాలను కప్పుకున్నారు. కొత్తగా చేరిన వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీ మారి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపిఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిలు నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారని, మందుగుండు సామాగ్రి పరిశ్రమ, సోలార్విద్యుత్ ప్లాంట్లు తీసుకురావడం, కొత్తగా గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేయించడం, తారు రోడ్డును వేయించడం, కష్టాల్లో ఉండి ఆసుపత్రిపాలైన రోగులకు లక్షలాది రూపాయలు సిఎంఆర్ఎఫ్ అందించడం, సూపర్సిక్స్ పథకాలను అమలు చేస్తుండటం వీటిన్నింటి చూసి ఆకర్షతులై టిడిపిలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. జంగమర పల్లి గ్రామంలో సైతం వైఎస్ఆర్సిపిని వీడి టిడిపిలో చేరారు. రవీష్ తన అనుచరులతో వైఎస్ఆర్సిపిని వీడి టిడిపి కండువా కప్పుకున్నారు.

# ఘనంగా దివంగత మాజీ ప్రధాని వాజ్ పాయి జయంతి వేడుకలు



వాజ్ పాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

**తాడిమర్రి డిసెంబర్ 25 (ప్రభాతవార్త)**

మండలంలో భరతమాత ముద్దుబిడ్డ, రాజనీతిజ్ఞుడు, రాజకీయ దురంధరుడు, కవి, భారతరత్న, మాజీ ప్రధానమంత్రి "అటల్ బిహారీ వాజ్ పాయి"శత జయంతి సందర్భంగా తాడిమర్రి బస్టాండ్ కూడలి దగ్గర మండల అధ్యక్షులు దేవర రామ్మోహన్ మరియు అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వాజ్ పాయి చిత్రపటానికి పూలమాల వేసి బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచుకొని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెంచుగొల్ల రామాంజనేయులు, ఎస్సీ పోతులయ్య, మండల ప్రధాన కార్యదర్శిలు ఆర్వేటి ఆనంద్, భాస్కర్ నాయుడు, వైస్ ఎంపీపీ కృష్ణ నాయుడు, మండల ఉపాధ్యక్షులు అనుగుత్తి రమణ, చంద్రబాబు నాయుడు, మార్కెట్ డైరెక్టర్ నాగార్జున, మాజీ సర్పంచ్ వెంకట నాయుడు, ఏటుకూరి నాయుడు, గంగాధర్, చంద్ర తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగలు అరెస్టు12 తులాల బంగారం స్వాధీనం

**బత్తలపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



బత్తలపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారు నగలు

రద్దీగా ఉన్న ప్రదేశాలను, జనసంద్రం ఉన్న ప్రాంతాలను ఎంచుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్ జిల్లా దొంగలను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.8లక్షలు విలువ చేసే 12 తులాల బంగారాన్ని బత్తలపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్ తో కలిసి ధర్మవరం డీఎస్పీ హేమంత్ క్మార్ విలేకర్ల సమావేశంలో నిందుతులను మీడియా ముందుకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీన బత్తలపల్లి మండలం కాటమకుంట గ్రామానికి చెందిన దొడ్డావుల ఆదిలక్ష్మి బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో ధర్మవరం వెళ్లేందుకు బస్సు ఎక్కుతున్న ఆమె బ్యాగులో నుంచి నాలుగు తులాల బంగారు చైనును దొంగలించారన్నారు. ఈ కేసులో విచారణలో భాగంగా ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్, తాడిమర్రి ఎస్ఐఐ క్రిష్ణవేణిలు తమ సిబ్బందితో ప్రత్యేక టీంను ఏర్పాటు చేసుకుని విచారణ చేపట్టారన్నారు. కూడలిలో సీసీ కెమెరాలను పరిశీలించి అనుమానాస్పద వ్యక్తులపై ఆరా తీశారన్నారు. వారిలో ఒకరిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు తెలిపారు చివరకు ఉమ్మడి కర్నూలు జిల్లా ఆదోని టౌన్: బైపాస్ రోడ్డు, భారతీనగర్లో ఉంటున్న కోటయ్య (డ్రైవర్), పిలీషా (క్లిబ్బులు హెయిర్ బ్యాండ్లు అమ్ముట) శాంతి (హోటల్ లో కూలి పని) వీరు మరియు ముగ్గురు చట్టంతో సంఘర్షణలో ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో తాడిపత్రి రోడ్డులో బస్సు ఎక్కుతున్న మహిళ బ్యాగులో నుంచి నాలుగు తులాల 4 బంగారు గాజులు, ఈ నెల 12వ తేదీన ధర్మవరం నుంచి అనంతపురం వెళ్లు బస్సులో ఒక మహిళ హ్యాండ్ బ్యాగ్ నుంచి దొంగలించినట్లు నేరం అంగీకరించారన్నారు. వారి నుంచి దొంగలించిన ఒక బంగారు చైను, ఒక బంగారు ఉంగరము. ఒక జత బంగారు కమ్మలు, ఒక బంగారు డాలర్, నాలుగు బంగారు గాజులు, నల్లచైను స్వాధీనం చేసుకున్నారు. వీటిని కదిరిలో అమ్మడానికి వెలుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు బత్తలపల్లిలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలపై ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కేసులో సీసీ కెమెరాలదే ముఖ్యపాత్ర అన్నారు. కేసులో మంచి ప్రతిభ చూపిన సీఐ. ఎస్ ఐ తో పాటు కానిస్టేబుల్స్ సుదర్శన్నాయుడు, అనిల్కుమార్. నాగార్జున, హోంగార్డు అస్మాలను డీఎస్పీ అభినందించారు.



దొంగలను మీడియా ముందు ప్రవేశపెట్టి మాట్లాడుతున్న డీఎస్పీ హేమంత్ కుమార్

# రేపు జగద్గురు కర్తృ కరిబసవ రాజేంద్రస్వామి పుణ్యారాధన

## -రుద్రాభిషేకం, మహా గణారాధనకు ఏర్పాట్లు

**ఉరవకొండ, డిసెంబరు 25 ప్రభాతవార్త**



మఠం 7వ పీఠాధిపతి జగద్గురు కర్తృ కరిబసవ రాజేంద్ర మహాస్వామి (ఫైల్ఫోటో)

ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ గవిమఠ సంస్థానం 7వ పీఠాధిపతి జగద్గురు కర్తృ కరిబసవ రాజేంద్ర మహాస్వామి వారి 34వ పుణ్యారాధన కార్యక్రమాలు ఈనెల 27వ తేది శనివారం స్థానిక మఠంలో జరుగుతాయని మఠం సహాయ కమీషనర్ కె.రాణి తెలిపారు. మఠం 8వ పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవ రాజేంద్ర మహాస్వామివారి ఆధ్వర్యంలో సుప్రభాతసేవతో ఆరాధనోత్సవాలు ప్రారంభమవుతాయని ఉదయం గణపతి పూజ, రుద్రాభిషేకం, స్వాముల దివ్య ఆధ్యాత్మిక సందేశం, మధ్యాన్నం 12 గంటలకు మహాగణారాధన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# ఘనంగా అమరాపురంలో క్రిస్మస్ వేడుకలు

**అమరాపురం డిసెంబర్ 25 ప్రభాతవార్త**



క్రిస్మస్ వేడుకల దృశ్యం

అమరాపురం మండల కేంద్రం లోని స్థానిక బేరకా ప్రార్థన మందిరంలో దేవుని దాసులు పూజారి శ్రీనివాస్, షాలోమ్ ప్రార్థన మందిరంలో దేవుని దాసులు ప్రకాష్ రావు, కపెర్నా మందిరంలో దేవుని దాసులు యేసు క్రీస్తు జననము నజరేతులు తల్లి మరియా, తండ్రి యోసేపు, ఆయన బోధనలు, అద్భుతాలు శిష్యులు, పేతురు యోహాను, వంటి వారు మరియు ఆయన మరణము. పునరుద్దానం బైబిల్లోని సువార్త పుస్తకాలలో మత్తయి మార్క్ లూకా యోహాను వివరంగా ఆయనను క్రైస్తవులు దేవుని కుమారుడిగా మానవ రక్షకుడిగా విశ్వాసిస్తారు. ఆయన జీవిత చరిత్రను మార్చిందని ఇప్పటికీ ఆయన సందేహాలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది పై ప్రభావం చూపుతున్నాయని దేవుని దాసులు శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జయకుమార్ ,నారాయణప్ప ,ఆటో తిప్పయ్య, రాజేష్ ,ఎంపీ చంద్రశేఖర్ ,ఆర్ చంద్రశేఖర్ ,కెంచప్ప, ప్రశాంత్ కుమార్ ,కిరణ్ కుమార్ పుటోజీరావు సల్మాన్ రాజ్ ,సుందర్ రాజ్ ,మాజీ డీలర్ గౌడనకుంట రామచంద్రప్ప క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐను సన్మానించిన స్థానిక టిడిపి నేతలు



ఎస్ఐకి సన్మానించిన దృశ్యం

**రొళ్ల డిసెంబర్ 25ప్రభాతవార్త:**

ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ గౌతమిను గురువారం రొళ్ల మండల టిడిపి నాయకులు ,కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. మండలంలో శాంతిభద్రతలు పరిరక్షించాలని ఎస్ఐను కోరారు. ఈ కార్యక్రమంలోనియోజకవర్గ ఎస్సి సిఎల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి ,రోళ్ల పంచాయితి అధ్యక్షుడు నాగేంద్ర , హులికుంట పంచాయతీ అధ్యక్షుడు నారాయణప్ప , బూత్ ఇంచార్జ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ.




వంద మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**మడకశిర టౌన్ డిసెంబర్ 25 ప్రభాతవార్త.**

మడకశిర నియోజకవర్గంలో అనారోగ్యంతో ఆసుపత్రి పాలైన వారికి ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో ఏర్పాటుచేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు గురువారం 100మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 100 మంది లబ్ధిదారులకు 35,56, 392 రూపాయలు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి లు మాట్లాడుతూ: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తన కార్యాలయంలో దరఖాస్తుచేసుకున్నవారిలో 100మందికి రూ.35,56, 392 లక్షలు వచ్చాయన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకున్న వారికి ఎలాంటి ఫైరవీరులు లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి ఇచ్చామన్నారు. ఈ సాయం కోసం అవసరమైన అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత వరకు పార్టీలకు అతీతంగా ప్రభుత్వంనుంచి, ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా తనవంతు ప్రయత్నం చేస్తాననివారు పేర్కొన్నారు. వేలాదిమంది పేద, మధ్యతరగతి ప్రజలకుయేటా సీఎం సహాయనిధిద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో వేలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు తెలిపారు. లబ్ధిదారులకు భారం కాకుండా చెక్కుల జారీ విషయంలో జాప్యం జరగకుండా అప్లై చేసుసుకున్న నెలలోపు సాయం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. లబ్ధిదారులకు అప్లై చేసుకున్న మొత్తంలో 65 శాతం నిధుల సాయం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి. రాష్ట్రవకలిగా చైర్మన్ లక్ష్మీనారాయణ. మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు. మున్సిపల్ కౌన్సిలర్లు సుభద్ర నాగేంద్ర. ఉమా శంకర్. బలరాం. వెంకట లక్ష్మమ్మ. ఐదు మండలాల కన్వీనర్లు. నాయకులు. కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురం పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీగా షాబీరా బాను

## మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలు తెల్పిన షాబీరా బాను

**పెనుకొండ డిసెంబర్ 25 (ప్రభాతవార్త)**



మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలు తెలుపుతున్న షాబీరభాను

శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పార్లమెంట్ టిడిపి కమిటీలో పెనుకొండ పట్టణం దర్గాపేట8వ వార్డ్ ఇంచార్జ షఫీక్ సతీమణి ఎస్. షాబీరాభానుకు స్థానం కల్పించారు. గురువారం షాబీరబాను రాష్ట్ర మంత్రి సవితమ్మ నివాసానికి వెళ్లి పుష్పగుచ్చం అందజేసి, జిల్లా కమిటీలో స్థానం కల్పించినందుకు మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలతో ధన్యవాదములు తెలిపారు. నాపై నమ్మకంతో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యత లు అప్పగించిన తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తామని సాబిరాబాను షఫీక్ లు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు, పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, టిడిపి నాయకులు త్రివేంద్ర, బండల నూర్, షమీ, సమీవుల్లా, చంద్రకాంతమ్మ, లక్ష్మీదేవి, అనసూయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగిస్తాం

## -గోరంట్లలో బిజెపి మండల అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

**గోరంట్ల, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



జయంతి వేడుకల్లో బిజెపి మండల అధ్యక్షులు

భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోరంట్ల మోహన్‌శేఖర్ నాయకత్వంలో గోరంట్ల పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గోరంట్ల బిజెపి మండల అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయాల్లో నిజాయితీ క్రమశిక్షణ నేర్పిన వ్యక్తి దేశంపై ఆయనకు ఉన్న శ్రద్ధ ప్రతి కార్యకర్తల్లోనూ ధైర్యాన్ని నింపిన వ్యక్తి అటల్ బిహారీ వాజ్‌పేయి అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగిస్తామని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బోయ లక్ష్మీనారాయణ, సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జ్ మేదర శ్రీనివాసులు, సింగిల్ విండ్ డైరెక్టర్ పూల గంగాధర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామాంజినమ్మ, సీనియర్ నాయకులు శంకర్‌రెడ్డి, నాగరాజుయాదవ్, వెంకటాచలం, మండల ప్రధాన కార్యదర్శి అశ్వత్థ, కాటేపల్లి నరేష్, బాలకృష్ణ, గుంటిపల్లి చంద్ర, కుర్రు ఆంజనేయులు, లక్ష్మిరెడ్డి, జెకె జగన్‌మోహన్, పార్వతిబాయి, శాంతమ్మ, బావక్క, తదితరులు పాల్గొన్నారు.

# 111 మందికి దుప్పట్లు పంపిణీ

**లేపాక్షి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలోని జామియా మసీదులో ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో 111 మంది నిరుపేదలకు గురువారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి ఆనంద్‌కుమార్, లేపాక్షి మండల కన్వీనర్ అభిలాష్‌లు మాట్లాడుతూ చలికి గజ గజలాడుతున్న నిరుపేదలకు, అనాథలకు జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేయడం హర్షదాయకమన్నారు. కుల మతాలకతీతంగా అందరూ కలిసిమెలిసి ఉందామని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అంజినరెడ్డి, కరణం రాంప్రసాద్, గోవిందు, షేక్షావలి, డిష్ మంజు, అంగడి అంజి, జమాత్ ఉలూమ్ అధ్యక్షులు మతియార్, కార్యదర్శి జాకీర్ హుస్సేన్‌లు, మిలటరీ ఉస్మాన్, హబీబ్, తదితరులు పాల్గొన్నారు.



సిఐ వద్ద రిపోర్ట్ చేసుకుంటున్న దృశ్యం

# గుత్తి నూతన ఎస్ఐగా అమీర్‌ఖాన్

**గుత్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

గుత్తి అర్బన్ సర్కిల్‌లో ఎస్ఐ-2గా అమీర్‌ఖాన్‌ను నియమించారు. విడపనకల్లు పోలీస్‌స్టేషన్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న అమీర్‌ఖాన్‌ను గుత్తి ఎస్ఐ-2గా నియమించారు. ఈ మేరకు గురువారం ఆయన సిఐ రామారావు వద్ద రిపోర్ట్ చేసుకున్నారు. ఆయనకు స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా వాజ్‌పేయి శత జయంతి వేడుకలు

**గుంతకల్లు, డిసెంబర్ 25 ప్రభాతవార్త**



వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా నాయకులు కొలివి రామాంజనేయులు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వహించిన వేడుకలకు టిడిపి మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నారాయణస్వామి మాట్లాడుతూ భారతదేశ 11వ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వాజ్‌పేయి ఎన్నో సంస్కరణలు తెచ్చారని గుర్తు చేశారు. రహదారులు, గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని పేర్కొన్నారు. అంతకుముందు వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసముద్రం శ్రీదేవి, నాయకులు ఆంజనేయులు, టిడిపి డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, బీజేపీ నాయకులు హరిహరనాథ్, కొలిమి శేఖన్న, వాసం రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు.

**కనగానపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త**



ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవ మహిళలు.

క్రిస్మస్ పండుగ సందర్భంగా మండలంలోని అన్ని చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కనగానపల్లి, బాలేపాల్యం, మామిళ్ళ పల్లి, తగరకుంట, గుంతపల్లి, చెన్నమనాయిని కోట గ్రామంలో చర్చిను విద్యుత్ అలంకరణలతో అలంకరించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చి ఫాదర్ తంబి ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు సందేశాలను చదివి వినిపించారు. అలాగే క్రైస్తవులందరూ ఏసుప్రభువు సన్మార్గంలో నడవాలని వారికి ఉపదేశించారు. అనంతరం ఆటపాటలతో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

# తలమర్ల లో ఎంపీపీ నిధులు 16 లక్షల వ్యయంతో సిసి రోడ్డు

**కొత్తచెరువు డిసెంబర్ 25 ప్రభాత వార్త**



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి సర్పంచ్ రత్నమ్మ దృశ్యం

కొత్తచెరువు మండల పరిధిలోని తలమర్ల గ్రామంలో ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి ఎంపీపీ నిధులు 16 లక్షల రూపాయల వ్యయంతో తలమర్ల గ్రామంలో గురువారం ఉదయం సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు తలమర్ల గ్రామంలో గ్రామంనడి ఒడ్డున పార్కు (కూడలి) నుంచి నాగిరెడ్డిపల్లి వెళ్లే దారి తారు రోడ్డు వరకు 16 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు వేయడం జరిగిందని తెలిపారు ఈ రోడ్డు వేయడంతో గ్రామస్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామం ప్రజలు హర్ష వ్యక్తం చేశారు ఎంపీపీ గాయత్రి రెడ్డప్పరెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నమ్మ తెదేపా నాయకులు మండ్లి సూరి , డిష్ చంద్రా యుడు , వై.చంద్రా యుడు హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్త జన సందోహం తో సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలు



వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి బ్రహ్మ రథోత్సవం

**పరిగి డిసెంబర్ 25(ప్రభాత వార్త ):**

సత్య సాయి జిల్లా పరిగి మండలం లో సుబ్రహ్మణ్యం షష్టి సందర్భంగా ఆలయాలు భక్తులతో నిండి పోయాయి, హేమంత రుతువు పుష్య మాస శుక్లపక్షషష్టినే సుబ్రహ్మణ్య షష్టిగా ఈ పర్వదినాన్ని పండుగగా జరుపుకోవడం జరుగుతుంది ప్రముఖంగా పరిగి జయమంగళి నది ఒడ్డున ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర వల్లీ దేవసేన సామేతుడై కొలువు తీరి ప్రజలకు దర్శనమిస్తున్నాడు, ఈ పండుగ రోజు ఆలయంలో భక్తుల సందడి కోలాహలంగా మారింది, సుబ్రమణ్య సేవ సమితి సభ్యులైన, ఎన్. భార్గవి, కె. సతీష్ ఆధ్వర్యంలో ఆలయంలో గురువారం ఉదయం, ద్వారా రాధన, కుంభోప, కుంభ రాధన, స్వామివారికి పంచామృతాభిషేకాలు పుష్పార్చన, దీక్ష హోమం, మంగళ హారతి, పూర్ణ హుతి హోమం, బ్రహ్మరథోత్స వము, అన్న ప్రసాద వితరణ చేయడం జరిగిందని అర్చకులు మోహన్ స్వామి, తెలియజేశారు ఈ కార్యక్రమం లో గాయత్రి, లింగారెడ్డి, అశేష భక్త జనులు, తదితరులు పాల్గొన్నారు

# క్రిస్మస్ వేడుకల్లో మహిళలకు చీరలు పంపిణీ

**పుట్టపర్తి డిసెంబర్ 25, ప్రభాతవార్త**



క్రిస్మస్ వేడుకల్లో మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న దృశ్యం

పుట్టపర్తిఅర్బన్ పరిధిలోని ప్రశాంతి గ్రామ్ షాలోమ్ మిషన్ చర్చిలో మహిళలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. గురువారం క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన క్రిస్మస్ పండగను పురస్కరించుకొని ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి నాగిరెడ్డి దంపతులు పేదలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. నాగిరెడ్డి దంపతులు ప్రతి ఏటా అనవాయతిగా క్రిస్మస్ పండుగ పర్వదినాన చర్చిలో నూతన వస్త్రాలు పంచి పెడుతున్నారు. ఈ సందర్భంగా వారిని చర్చి పాస్టర్లు, క్రైస్తవ సోదరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కప్పలబండ సర్పంచ్ పెద్దన్న, చర్చి ఫాదర్ రాజారత్నం పాల్గొన్నారు.

# ఉరవకొండలో ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

-సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక వక్తగా హాజరైన సునీల్ సన్నీ



సీఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఫాస్టర్ ప్రమీలా జోసఫ్, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సంఘ పెద్దలు

ఉరవకొండ, డిసెంబరు 25 ప్రభాతవార్త

ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా జరుపుకునే క్రిస్మస్ పండుగ గురువారం ఉరవకొండ ప్రాంతంలో క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రముఖ సీఎస్ఐ చర్చిలో ఫాస్టర్ ప్రమీలా జోసఫ్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు కర్నాటక రాష్ట్రం హాస్పెట్ నుంచి ఫాస్టర్ సునీల్ సన్నీ ప్రత్యేక వక్తగా హాజరయ్యారు. ఉదయం ప్రత్యేక ప్రార్థనలు, క్రీస్తును స్తుతిస్తూ గేయాలాపనల అనంతరం ఫాస్టర్, ప్రత్యేక వక్త, సంఘం పెద్దలు కేక్‌ను కట్‌చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాత్రి చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నాటికలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి దంపతులు, సీఎస్ఐ చర్చి సంఘం కార్యదర్శి ఎం.ఎన్.షాహీన్, కోశాధికారి యం.భాస్కర్‌బాబు, సభ్యులు సాకే డేవిడ్, సాకే భాస్కర్, రాజేశ్వరి భూషణం, వై.లాల్ ప్రసాద్, డి.సుజాత చందు, ఎస్.విజయ్‌కుమార్, ఆర్.దావీదు, యం.మోహన్‌బాబు, మీనుగ వంశీబాబు, యం.మోహన్‌బాబు, ఎస్.సుధాకర్, హెచ్.సుధాకర్, యం.ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

అగళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త



వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయి జన్మదిన వేడుకలను మండలకేంద్రమైన అగళిలో బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు వీర చిక్కప్ప, దొడ్డరంగేగౌడ్, మండల బిజెపి కన్వీనర్ విక్టోరియా, నాగేంద్రప్ప, మంజునాథ్, నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏట తిప్పేఏస్వామి మాట్లాడుతూ.. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు దేశాభివృద్ధికి పాటుపడ్డారని స్వర్ణ చదుర్భుజి ద్వారా మంచి రోడ్లు వేయించారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.

## జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీకి ఘన సన్మానం



సన్మానం చేస్తున్న నాయకులు

అగళి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

కొత్తగా హిందూపురం పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా శ్రీనివాసమూర్తిని నియమించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి సహకారం తో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పదవి వరించిందన్నారు. కొత్తగా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎంపికైన శ్రీనివాస్‌మూర్తిని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగాసత్కరించారు. జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, సర్పంచు బసవరాజు, మండల ప్రధానకార్యదర్శి విశ్వనాథ్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ కెంచు యాదవ్, నాయకులు రమేష్, మంజునాథ్, చిక్కప్పయ్య, శివకుమార్, లింగన్న, కృష్ణప్ప, రాజు తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌మూర్తి మాట్లాడుతూ.. అధిష్టానం పెద్దలు నాకు గౌరవించి జిల్లా పదవి ఇచ్చారని, దీనికి న్యాయం చేస్తానని తెలిపారు.

## మంచి ఆహారపు అలవాట్లతోనే డయాలసిస్ సమస్యలు రాకుండా తీసుకోవచ్చు

ధర్మవరంటౌన్, డిసెంబరు 25 ప్రభాతవార్త




ప్రభుత్వాస్పత్రి సిబ్బందికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న స్పందన ఆస్పత్రి డాక్టర్ సోనియా

ప్రజలు ముందు గా జాగ్రత్తలు తీసుకుంటే బీపీ, షుగర్ ఎప్పటిక ప్పుడు పరీక్షలు. చేయించుకుని తగిన వ్యాయమం, మంచి ఆహారపు అలవాట్లు ఉంటే డయాలసిస్ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకో వచ్చని స్పందన వైద్యురాలు, ఆస్పత్రి కమిటి సభ్యులు సోనియా సూచించారు. ధర్మవరం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మంత్రి సత్యకుమార్యాదవ్ డయాలసిస్ సెంటర్ ను ప్రారంబించి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఆస్పత్రి కమిటీ సభ్యులు డాక్టర్ నరసింహులు, సోనియా. డాక్టర్ రాముడు, గుండాపులయ్యలు ఆస్పత్రిలోని రోగులను పరామర్శించి పండ్లను పంపిణీచేశారు. అస్పత్రి సిబ్బంది ఏ విధంగా చూసుకుంటున్నారని అడిగితెలుసుకున్నారు. అనంతరం డయాలసిస్ సెంటర్ మేనేజర్ మునీంద్ర, సిబ్బందికి డాక్టర్ సోనియా ప్రోత్సాహకాలు అందించారు.

## 2హిందూ సమ్మేళనానికి హాజరైన ప్రజానీకం

హిందువుగా జీవించు హిందుత్వాన్ని కలిసికట్టుగా కాపాడుకుందాం

బ్రహ్మసముద్రం డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వేపులపర్తి గ్రామంలో గురువారం హిందూ సమ్మేళన కార్యక్రమం గ్రామ పెద్దలు మండల వ్యాప్తంగా ఉన్న హిందువులు హిందూ సమ్మేళన మహాసభ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉజ్జయిని అఖిల భారత హిందూ జాగరణ ప్రముఖ పీఠాధిపతి శ్రీ దేవేంద్ర ముఖ్య అతిథులుగా హాజరై హిందుత్వాన్ని చాటు చెప్పే స్వామి వివేకానంద స్ఫూర్తితో హిందువుగా జీవించు హిందువునని గర్వించు అన్న సూత్రాలను ప్రజలకు వివరించారు ప్రతి ఒక్కరూ గోవులను పూజించి గోహత్యలు జరగకుండా చూడడమే నిజమైన హిందుత్వం అన్నారు.కులమతాలు వీడి హిందువునని చెప్పిన రోజే అసలైన హిందుత్వం అన్నారు. అసలైన హిందుత్వానికి నిదర్శనగా అయోధ్యలో రామ మందిరం నిర్మాణాన్ని చేపట్టి హిందుత్వానికి నిదర్శనమని అన్నారు అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా హిందుత్వాన్ని చాటి చెప్పే వృత్యాలను నిర్వహించారు. వేలాదిమంది హిందువుల మధ్య ఘనంగా హిందూ సమ్మేళన మహాసభ నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం

బత్తలపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త



టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడి సన్మానిస్తున్న మండల టిడిపి నాయకులు

శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షు డిగా ఎన్నికైన బత్తలపల్లి మండ లం సీనియర్ నాయకులు సుబ్బారాయుడుని బత్తలపల్లి తెలుగు దేశం పార్టీ ఆఫీసులో మండల నాయకులు ఘనంగా సత్కరించారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ ఆఫీసులో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సుబ్బారాయుడు గురువారం మండల కేంద్రంలోని పార్టీ ఆఫీసులో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూతెలుగుదేశం పార్టీకి చేసిన సేవలకు గాను మంచి పదవి ఇవ్వడం ద్వారా పరిటాల శ్రీరామ్ తమ ఔన్నత్యాన్ని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణ రెడ్డి , క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, జక్కంపూటి నాగభూషణ, జూబ్లీహిల్స్ ఇంచార్జ్ శ్రీరాములు, ఐటీడీపి అధ్యక్షుడు దేరంగుల హరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మాతంగి హరి, చల్లా నాయుడు, గొగుల రాజు, గోగుల శ్రీనివాసులు, గడిపుటి గౌతమ్, సాకే వీరా, బాలా, వెంకటేష్ పాల్గొన్నారు.

## వైసిపి నుంచి టీడీపీలోకి చేరికలు

రొళ్ల డిసెంబర్ 25ప్రభాతవార్త:



పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

మండలం టిడి.పల్లి గ్రామానికి చెందిన ఇరువురు టిడిపిలో చేరారు. గురువారం మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం లో రంగనాథ్ మాజీ ప్రభుత్వ ఉద్యోగి ,పి పాండురంగప్ప మాజీ అనిమెటర్ చర్లపల్లి వీళ్లిద్దరూ వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కూటమిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల కన్వీనర్ ఈరన్న, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోటివేషనల్ స్పీకర్ అవార్డు అందుకున్న ధర్మవరం వాసి...!

ధర్మవరం,డిసెంబరు 25,ప్రభాతవార్త



ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ అవార్డు అందుకుంటున్న ధర్మవరం మహిళ

హైదరాబాద్ లోని కాత్రియ హోటల్లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఈనెల 20,21 తేదీలలో రీజియన్1 స్ఫూర్తి సంస్థ నిర్వహణలో రెండు రోజులపాటు ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాపును నిర్వహించారు. ఈ శిక్షణకార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపికైన 30 మంది ట్రైనర్లు పాల్గొని వ్యక్తిత్వ వికాసం.. కమ్యూనికేషన్ స్కిల్స్, స్టేజ్ ప్రెజెంటేషన్, ట్రెనింగ్ మెథడాలజీవంటి కీలక అంశాలపై సమగ్ర శిక్షణ పొందామని ధర్మవరంకు చెందిన విజయలక్ష్మీ బీరే తెలిపారు. ఈ వర్క్ షాపులో ప్రతిభ కనబరచిన తనకు ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ గా ఎంపికై అవార్డుతో పాటు సర్టిపికెట్అందుకున్నానన్నారు. ఈ అవార్డును ముఖ్యఅథిదులుగా హాజరైన ఇంపాక్ట్ నేషనల్ సంస్థ పౌండర్ గంప నాగేశ్వరరావు, యాక్టర్ ప్రదీప్, ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ మాధవీ, ఇంపాక్ట్ హెడ్ బోర్డు మెంబరు శ్యామ్ రాథోడ్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వైస్ ప్రసిడెంట్ శ్రీనివాస పెరుమాళ్ల తదితరులు హాజరై పంపిణీచేశారు. విజయలక్ష్మి మాట్లాడుతూ....ఈ శిక్షణలో నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజానికి ఉపయోగపడేలా మలచి, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణలు అందిస్తానన్నారు. గత 28 సంవత్సరాలుగా ఫౌండేషన్ సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేస్తూ నవభారత నిర్మాణానికి తన వంతు బాధ్యతగా పనిచేస్తానన్నారు.

## శెట్టూరు విశ్వవాణి చర్చ్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.

శెట్టూరు. డిసెంబర్ 25 ప్రభాతవార్త



చీరలు పంపిణీ చేస్తున్న విశ్వాసులు

మండల కేంద్రంలో గల విశ్వ వాణి ప్రార్థన మందిరంలో భక్తులు ఘనంగా క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు, సంఘ పెద్దలు టైగర్ వన్నూరు స్వామి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ,సిరివాళ్ళం నాగభూషణం,ఎం.లింగప్ప వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు, ఆధ్వర్యంలో స్థానిక పాస్టర్ రెవరెండ్ లక్ష్మణ్ ,పాస్టర్ వన్నూరుస్వామి ,వాక్య సందేశం ఇచ్చారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై నరసింహారెడ్డి జమిందార్ నాగరాజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హరినాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు గురు ప్రసాద్ సిపిఐ పార్టీ నాయకులు నరసింహులు పాల్గొని ఏసుక్రీస్తు ప్రభువు మానవాళికి బోధించిన ప్రేమ, కరుణ దయాగుణం, త్యాగం, సోదర భావాన్ని స్ఫూర్తిగా తీసుకొని, ప్రజలందరూ సన్మార్గంలో నడవాలని, విశ్వమానవాళికి తమ ప్రేమ తత్వంతో, వెలుగులు పంచిన కరుణామయుడు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని తెలియజేస్తూ ప్రజలందరికీ ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు, నిరుపేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ నాగభూషణం, తిప్పేరుద్రప్ప, గంపల రామకృష్ణ, నోహాను, మొదలగు విశ్వాసులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని చర్చిలకు కేకులు పంపిణీ

బత్తలపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

క్రిస్మస్ పండుగ సందర్భంగా ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ గత 5 ఏళ్ల నుండీ బత్తలపల్లి మండలంలోని 25 చర్చులకు క్రిస్మస్ కేకులతో పాటు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు టిడిపి నాయకులు పేర్కొన్నారు. అందులో భాగంగానే గురువారం బత్తలపల్లి మండలంలోని చర్చిలలో క్రిస్మస్ కేకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా చర్చిలలో పాస్టర్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబం, పరిటాల శ్రీరామ్ కుటుంబ సభ్యుల పేర్ల పైన ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణ రెడ్డి , క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు సుబ్బారాయుడు, జక్కంపూటి నాగభూషణ, జూబ్లీహిల్స్ ఇంచార్జ్ శ్రీరాములు, ఐటీడీపి అధ్యక్షుడు దేరంగుల హరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మాతంగి హరి, చల్లా నాయుడు, గొగుల రాజు, గోగుల శ్రీనివాసులు, గడిపుటి గౌతమ్, సాకే వీరా, బాలా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర వైకాపా బీసీ విభాగపు ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు



అమరాపురంలో వేడుకల దృశ్యం

అమరాపురం డిసెంబర్ 25ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం మరియు హలుకూరు గ్రామంలో దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు జన్మదిన వేడుకలను గురువారం సాయంత్రం హలుకూరు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత మహానేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైకాపా రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు జన్మదినోత్సవానికి సంబంధించిన కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో హలుకూరు గ్రామానికి చెందిన వైకాపా ముఖ్య నాయకులు కన్వీనర్ త్రిలోక్నాథ్ ఎస్సీ సెల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న, యువ నాయకుడు రామమూర్తి, పంచాయతీ వైకాపా అధ్యక్షుడు నాగేంద్రప్ప, గంగాధర్, ప్రహల్లాద ,విజయ్ కుమార్, రంగస్వామి, మాజీ డీలర్ దివాకర్ శంకర్, నాగన్న, తిప్పేస్వామి,శివప్ప, నాగరాజు, శివలింగప్ప, సురేష్, చిట్టనడుకు రాజేష్ తదితరులతో పాటు వైకాపా నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు. అమరాపురం నందు జరిగిన హలుకూరు కాంతారావు జన్మదిన వేడుకల్లో వైకాపా సీనియర్ నాయకులు ఎంపీటీసీ నాగభూషణ్, వద్దనకుంట హనుమంతరాయ, వైకాపా కన్వీనర్ త్రి లోక్నాథ్, ఎస్సీ సెల్ వైకాపా నియోజకవర్గ అధ్యక్షుడు శివన్న, యువ నాయకుడు మల్లికార్జున, జీకే నరసింహమూర్తి, రమేష్, తిప్పే స్వామి, సిద్దేశ్వర తదితరులు పాల్గొని కేక్ కట్ చేశారు. ముఖ్యంగా ఐదు మండలాల్లో కూడా హలుకూర్ కాంతరాజు అభిమానులు వైకాపా నాయకులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అమరాపురం జిల్లా ఎస్సీ సెల్ వైకాపా కార్యదర్శి ఏ నారాయణ సీనియర్ నాయకులు పేలుబండ ప్రసాద్, ఉదుగురు తిప్పయ్య, సురేష్, గౌడనకుంట మాజీ డీలర్ రామచంద్రప్ప తదితరులు పాల్గొన్నారు

## కనేకల్ ఎస్సై కి జనసేన నాయకులు సన్మానం

కనేకల్ డిసెంబర్ 25 ప్రభాతవార్త



ఎస్ ఐ ను సన్మానిస్తున్న జనసేన నాయకులు

నేర పరిశోధనలో ప్రతిభ కనబరిచిన కనేకల్ ఎస్సై నాగమధుకి రాష్ట్రస్థాయి ఏబిసిడి అవార్డు ఫర్ బెస్ట్ క్రైమ్ డిటెక్షన్ అవార్డు అందుకున్న సందర్భంగా గౌరవప్రదంగా మా కనేకల్ ఎస్సై నాగ మధు కి జనసేన పార్టీ తరపున శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు వాల్మీకి రవికుమార్ కనేకల్ మణికంఠ నాగేపల్లి లాలు స్వామి బెనేకల్ పోతప్ప మాల్యం ఉప్పర పవన్ హరికృష్ణ నాగేపల్లి కణేకల్ ప్రశాంత్ అంబరీష్ ఆదిత్య రామ్ పాల్గొన్నారు.

## సీయోను ప్రార్థన మందిరం లో క్రిస్మస్ వేడుకలు

కనేకల్లు డిసెంబర్ 25 ప్రభాతవార్త



ప్రార్థన నిర్వహిస్తున్న పాస్టర్ మత్తయ్య

కనేకల్లు మండల కేంద్రంలోని సీయోను ప్రార్థన మందిరం నందు ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి ఇందులో అనేక గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. 24 రాత్రి పిల్లలు ఆటపాటలతో వచ్చిన విశ్వాసులను అలరింపజేశారు. క్రీస్తును నమ్ముకున్న వారు ఏ విధంగా జీవించాలో అని నాటిక ద్వారా పిల్లలు ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా ఉదయం ప్రార్థనకూడికలో చర్చి పాస్టర్ అయినటువంటి రెవరెండ్ సాకే మత్తయు క్రిస్మస్ సందేశం అందించారు. అనంతరం రెవరెండ్ సాకే ప్రసాద్ వాక్యోపదేశం చేశారు ఇందులో భాగంగా ఏసుక్రీస్తు పాపులను ప్రేమించి రక్షించాడు అనే సందేశాన్ని బోధించారు. అనంతరం పిల్లలకు నిర్వహించిన ఆటలపోటీల్లో గెలిచినవారికి బహుమతులు అందించారు. అనాథలు అయినటువంటి మహిళలకు వృద్ధులకు చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవరెండ్ సాకే డేవిడ్ మరియు స్థానిక సంఘ కమిటీ సభ్యులు, పిల్లలు పెద్దలు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. వచ్చిన విశ్వాసులందరికి కూడా ప్రేమ విందును ఏర్పాటు చేశారు.ఇందులో వచ్చిన వారందరూ పాల్గొని దేవుని ఆశీర్వాదం పొందారు.

## మతం ఏదైనా దేవుడు చూపిన మార్గంలోనే నడవాలి

-యెహోవా నిస్సి ప్రేయర్ హౌస్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుక

-వేడుకల్లో పాల్గొన్న గోరంట్ల సిఐ బోయ శేఖర్

గోరంట్ల, డిసెంబరు 25 ప్రభాతవార్త




వేడుకల్లో పాల్గొన్న సిఐ

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని గోరంట్లలోని యెహోవా నిస్సి మందిరంలో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చర్చి పాస్టర్ పి.విజయ్ రిచర్డ్స్ మరియు పెనుకొండ నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు ఎం.ప్రణీత్ నిహార్ (చంటి) ఆధ్వర్యంలో నిస్సి చర్చి యూత్ జోసెఫ్, శ్యామ్, పిటర్, కళ్యాణ్,కేరి, సోము, డీ.జే.సోముల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్‌స్పెక్టర్ బోయ శేఖర్ పాల్గొన్నారు. కాగా బోయ శేఖర్ మాట్లాడుతూ ఏ మతం అయిన అందరం దేవుని దారిలో నడుచుకోవాలని, క్రీస్తు చూపిన మార్గంలో నడిచి ఆయన ప్రేమను అందరికి చాటి చెప్పాలన్నారు. క్రీస్తు జన్మదినం సందర్భంగా పాస్టర్ పి.విజయ్ రిచర్డ్స్ ప్రత్యేక భోదన చేశారు. కార్యక్రమం అనంతరం సిఐ శేఖర్‌ను పెనుకొండ నియోజకవర్గం క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు ఎం.ప్రణీత్ నిహార్ (చంటి) ఆధ్వర్యంలో నిస్సిచర్చి యూత్ ఘనంగా సన్మానించారు. అనంతరం పేదలకు రిటైర్డ్ పిహెచ్ఎన్ ప్రమీలజాన్, శేఖర్ చీరలు పంపిణీ చేశారు. పండుగ సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు చెన్నంపల్లి వెంకటేష్ కుటుంబసభ్యులు భోజనం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



సిఐ శేఖర్‌ను సన్మానిస్తున్న చర్చి నిర్వాహకులు

## ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

43,150 రూపాయలు స్వాధీనం

ఉరవకొండ, డిసెంబరు 25 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో గల పంట పొలాల్లో పేకాట ఆడుతున్న ఆరు గురుని అరెస్టు చేసి వారి వద్ద నుండి 43,150 రూపాయలు నగదును సీజ్ చేయడం జరిగిందని యుపిఎస్ సీఐ బి.మహానంది గురువారం తెలిపారు. గ్యాంబ్లింగ్ గురించి ఖచ్చితమైన సమాచారం మేరకు తాను ఎస్ఐ పి జనార్ధన నాయుడు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. పట్టుబడిన వారిని కోర్టుకు హాజరు పరుస్తామని సిఐ వివరించారు.

## తొండపాడులో కార్డెన్‌సెర్చ్

గుత్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త



పోలీసులు సోదాలు చేస్తున్న దృశ్యం

మండలంలోని తొండపాడు గ్రామంలో గురువారం అర్బన్ సిఐ రామారావు ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. అత్యంత సమస్యాత్మక గ్రామం కావడంతో అనుమానితుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. అనంతరం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ఘర్షణలు జోలికి వెళితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్లకు ప్రత్యేకంగా వార్నింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు

గుత్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త



వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి వేడుకల ను బిజెపి ఆధ్వ ర్యంలో గురువారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెంకప్ప, బాలకృష్ణ, హేమలత, నారాయణరెడ్డి, ఓబులయ్య, పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

గుత్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని విరూపాక్షిరెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన శంకర నేత్రాలయ వైద్య సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. హాజరైన రోగులకు భోజన సౌకర్యం కల్పించారు. ఎంపిక చేసిన వారిని శస్త్ర చికిత్సల నిమిత్తం బెంగళూరుకు ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళ కాలికి శస్త్రచికిత్స - గడ్డ తొలగింపు

గుంతకల్లు, డిసెంబరు 25 ప్రభాతవార్త



ఆపరేషన్ అనంతరం సుంకమ్మతో డాక్టర్ శ్రీనివాస్‌యాదవ్

గుంతకల్లు పట్టణ శివారులోని సిఐటియు కాలనీలో ఉన్న బోయ సుంకమ్మ కాలికి ఉన్న గడ్డను ప్రభుత్వ వైద్యులు సివిల్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్‌యాదవ్ ఆపరేషన్ చేసి తొలగించారు. ఈనెల 21న పీపుల్స్ హెల్త్ సొసైటీ తరఫున నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో గడ్డను గుర్తించిన వైద్యులు గురువారం తొలగించారు. ఈ సందర్భంగా సొసైటీ నిర్వాహకులు బి.శ్రీనివాసులు డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రూరల్ ఎస్ఐగా బాలముని బాధ్యతల స్వీకరణ



రూరల్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న బాలముని

గుంతకల్లు, డిసెంబర్ 25 ప్రభాతవార్త

రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా బాలముని గురువారం బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగు నెలలుగా కసాపురం పోలీస్‌స్టేషన్‌లో ట్రైనీ ఎస్ఐగా పనిచేసిన ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న రాఘవేంద్రప్పను అధికారులు వీఆర్‌కు పంపిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బాలముని మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతలతో పాటు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## మోటార్లు మెకానిక్ దుకాణంలో చోరీ

బత్తలపల్లి, డిసెంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రమైన బత్తలపల్లిలోని అనంతపురం రోడ్డుకు గల మోటార్లు మెకానిక్ దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బాధితుడు దాసరి సాయి సతీష్(మాధవయ్య చిట్టి) తెలిపిన ఖసమాచారం మేరకు.. బత్తలపల్లిలోని అనంతపురం రోడ్డుకు గత మూడు సంవత్సరాలుగా మెకానిక్ దుకాణం ఏర్పాటు చేసుకున్నారు. యధావిధిగా బుధవారం పనులు ముగించుకుని దుకాణానికి తాళాలు వేసి ఇంటికి వెళ్లారు. గురువారం దుకాణం తలుపులు తెరవడానికి వెళ్లగా అప్పటికే తలుపుల కీళ్ల పగులుకొట్టినారు. దుకాణంలో మోటార్లు మరమ్మత్తులకు తెచ్చిన రూ.30వేలు విలువైన కొత్త వైరు, పాత వైరు, గన్, మెటల్ను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. దీనిపై బత్తలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాదితుడు తెలిపారు. ఇప్పటికి మూడు దపాలు చోరీకి గురైనట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు దుకాణంను పోలీసులు పరిశీలించారు.

